ప్రశ్నార్థకంగా యాసంగి సాగు

- పంటలపై చీడపీడల ప్రభావం
- మందులు పిచికారీ చేస్తున్నా.. అదుపులోకి రాని వైనం
- ఆందోళనలో రైతాంగం



లోకేశ్వరంలో ఎదగని మొక్కజొన్న పంట



వట్టోలి శివారులో మొగి పురుగు సోకిన వరి పంట

లోకేశ్వరం: ఈసారి యాసంగి పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. అన్నదాతలు కోటి ఆశలతో వరితోపాటు ఆరుతడి పంటలైన మినుము, మొక్కజొన్న, శనగ, జొన్న, కుసుమ పంటలు సాగు చేస్తున్నా.. వాతావరణం అనుకూలించడం లేదు. దీంతో పంటలను చీడపీడలు ఆశించి దెబ్బతీస్తున్నాయి. అప్పులు చేసి పురుగు మందులు పిచికారీ చేసినా దిగుబడులు వచ్చేలా లేవని రైతన్నలు వాపోతున్నారు.

వరి..వర్రీ..!

చెరువులతోపాటు, బోరుబావుల కింద సాగు చేసిన వరి పంటకు మొగి పురుగు సోకింది. ఇప్పటికే రెండు, మూడు సార్లు మందులు పిచికారీ చేసినా ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా వరకు మొదట్లో నాట్లు వేసిన పొలాలపై ఈ పురుగు ఉధృతి తీవ్రంగా ఉంది.

మరోవైపు మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు సోకడంతో పంట ఎదగక రైతులు నష్టపోతున్నారు.

ఆరుతడి పంటలకు తెగుళ్లు సోకడంతో దిగుబడిపై ప్రభావం చూపుతుంది.

వ్యవసాయాధికారులు క్షేత్ర పర్యటన చేయాలి..

వందలాది ఎకరాల్లో దిగుబడిపై చీడపీడలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. అధికారులు క్షేత్ర పర్యటన చేసి సమస్యకు పరిష్కార మార్గాలు చూపాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు.

లోకేశ్వరం మండలంలో తగ్గిన సాగు విస్తీర్ణం..

లోకేశ్వరం మండలంలో రబీ పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది. యాసంగిలో మండలంలోని కన్కపూర్, పిప్రి, ధర్మోర, రాయపూర్‌కాండ్లీ, రాజూర, మన్మద్, పుస్పూర్ గ్రామాల్లో 18 వేల ఎకరాల్లో పంటలు పండించాల్సి ఉంది. కాగా ఈ సీజన్‌లో 16 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు పండిస్తున్నారు. అందులో ఎక్కువభాగం ఆరుతడి పంటల సాగుకే రైతులు మొగ్గుచూతున్నారు. వాతావరణ మార్పులతో పంటల్లో చీడపీడల ఉధృతి పెరిగిందని.. రసాయనాలను పిచికారీ చేస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదని రైతులు వాపోతున్నారు.

నివారణ చర్యలు చేపట్టాలి

వానాకాలంలో అధిక వర్షాలతో భూమిలో తేమ శాతం పెరిగి పత్తి పంటకు నష్టం వాటిల్లింది. యాసంగిలో తక్కువ నీటి తడులకు చేతికొచ్చే ఆరుతడి పంటలను సాగు చేయాలి. రైతులు ఇష్టానుసారం చీడపీడల నివారణకు మందులు పిచికారీ చేయవద్దు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి.

– అంజిప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

రెండెకరాల్లో సాగు చేస్తున్నా



నాకున్న దాంట్లో రెండు ఎకరాల్లో వరి పంట సా గు చేశా. మొగి పురుగు సోకడంతో పంట దెబ్బ తింది. యాసంగి పంటలు చేతికొస్తాయో లేదనోనని భయంగా ఉంది. తెగుళ్ల నివారణకు రసాయన మందులు పిచికారీ చేస్తున్నా ఫలితం లేదు.

– గన్ను నర్సారెడ్డి, పుస్పూర్

సగం పంట ఎండింది



రెండెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశా. పంటకు కత్తెర పురుగు సోకి ఇప్పటివరకు సగం ఎండిపోయింది. వారం రోజులకోకసారి పిచికారీ చేస్తున్నా.. ఫలితం లేకపోయింది. ఇప్పటివరకు రూ.8 వేలు ఖర్చు చేశాం.

– సదానందం,రాయపూర్‌కాండ్లీ

క్లుప్తంగా

నిధులు వినియోగించుకోవాలి

తానూరు: గ్రామాలకు వస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని వైస్‌ఎంపీపీ చంద్రకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అధ్యక్షతన ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలను సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో సూపరిటెండెంట్ వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పృథ్వీ, సూపర్‌వైజర్ అబ్దుల్ కాసీం, తదితరులు పాల్గొన్నారు.

నేడు టోకెన్లు పంపిణీ

ముధోల్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి రైతులకు శనగ కొనుగోళ్లకు సంబంధించిన టోకెన్లను అందిస్తామని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లతో వచ్చి టోకెన్లను తీసుకెళ్లాలని సూ చించారు. ఒక్కో రైతుకు మూడు టోకెన్లు ఇస్తామని.. శనగ పంట ఎండిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.

వాహనాలు తనిఖీ

కుంటాల: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై సాయికిరణ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అర్లి(కే) ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. వారి వెంట ఏఎస్సై తారచంద్, సాదిక్ తదితరులు ఉన్నారు.

డీఈవో అభినందన

భైంసా: బాసర ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల, జిల్లా స్థాయి సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన పింపలే శుభం, పింపలే నాగనాథ్, రుతుజకు డీఈవో రవీందర్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందించారు. వారి వెంట గైడ్‌గా వ్యవహరించిన శ్రీరాములు, బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర ఉన్నారు.

ప్రారంభమైన మల్లన్న జాతర



బోనాలతో వచ్చిన భక్తులు

సారంగపూర్: మండలంలోని మలక్‌చించోలి గ్రామంలో మంగళవారం మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా గ్రామస్తులు స్వామివారికి సల్లనబల్లు మట్టికుండల్లో బోనం వండి నైవేద్యం సమర్పించారు. అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఇంటివద్దకే పోస్టల్ సేవలు

భైంసా: పోస్టల్‌శాఖలో పొదుపు ఖాతా తీసుకునేవారు బీపీఎంలకు ఫోన్ చేస్తే వారు ఇంటి వద్దకే వచ్చి ఖాతా ఇస్తారని భైంసా డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుశ్మిత బెనర్జీ అన్నారు. ఈ మేరకు మంగళవారం పోస్టల్ సేవలపై డివిజన్ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం భైంసా, ముధోల్, బాసర సబ్ పోస్టాఫీసు పరిధిలోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతాలు తెరిపించాలని సూచించారు. సమావేశంలో పోస్టల్ మెయిల్ ఓవర్సీస్ నరేశ్, భైంసా, ముధోల్, బాసర ఎస్పీఎంలు నర్సయ్య, బిలోలి గంగయ్య, సృజన్ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కుంటాల: మండలంలోని రాజాపూర్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని ఎఫ్ఎల్ఎన్ పరిశీలకులు నర్సయ్య పరిశీలించారు. మంగళవారం పాఠశాల సందర్శించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. హెచ్ఎం సోమేశ్వర్, ఉపాధ్యాయులు గంగాధర్, కృష్ణ ఉన్నారు.

బెల్టుషాపులో దొంగతనం

నర్సాపూర్(జి): మండలంలోని కుప్టీ గ్రామంలో గన్నారం లక్ష్మణ్ (40) బెల్టు షాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి షాపు తాళం పగులగొట్టి రూ.రెండు వేలు ఎత్తుకెళ్లాడు. ఈ మేరకు లక్ష్మణ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గీత తెలిపారు.

'కాంగ్రెస్ నాయకుడిపై దాడి సిగ్గుచేటు'

కడెం: బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుడిపై దాడి చేయడం సిగ్గు చేటని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 20న వరంగల్‌లో రేవంత్‌రెడ్డి పాదయాత్ర అనంతరం కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రఫీక్, వాజీద్, యాదగిరి, సలీం, శ్రీకాంత్, శ్రీనివాస్, సత్యంచారి, అశోక్, బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని పోట్‌పల్లిలో కంటివెలుగు వైద్య శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ రేఖాబాయి ప్రారంభించారు. నర్సాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రాకేశ్ మాట్లాడుతూ పరీక్షల తర్వాత అవసరమైన వారికి కంటిఅద్దాలు, మందులు అందిస్తామన్నారు. సూపర్‌వైజర్ నరేందర్, ప్రవీణ్, లావణ్య, సుగుణ ఉన్నారు.

సాదాసీదాగా ముధోల్ సర్వసభ్య సమావేశం

ముధోల్: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ అధ్యక్షతన మంగళవారం ముధోల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను విన్నవించగా.. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి విన్పించారు.

- ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ మాట్లాడుతూ భగీరథ పైపులైన్లు సక్రమంగా బిగించకపోవడంతో ప్రజలు తాగునీరు సరఫరా కాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.
- ముద్గల్ సర్పంచ్ రాంచందర్ మాట్లాడుతూ సరస్వతీనగర్, ముద్గల్, పిప్రి, వెంకటాపూర్, తరోడ, చించాల గ్రామాల్లో అనుమతుల్లేకుండా ఇటుక బట్టీలను నడుపుతున్నారన్నారు. బట్టీలకు ఉచితంగా కరెంట్, కలప, మట్టిని ఉపయోగిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని అటవీశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు.



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్

- ఈజీఎస్ ఏపీవో శిరీష మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పనులు ప్రారంభించామన్నారు. ఆయిల్‌పాం మొక్కలను సబ్సిడీపై అందిస్తున్నామని.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
- పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు శనగ పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేలా చూడాలని ప్రజాప్రతినిధులకు విన్నవించారు. విద్యుత్ ఏఈ నరేశ్ మాట్లాడుతూ కొత్తగా మోటారు కనెక్షన్ తీసుకునే రైతులు ముందుగా డీడీలు కడితే ట్రాన్స్‌ఫార్మర్ తోపాటు విద్యుత్ కనెక్షన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేశ్‌బాబు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గంటలోపే ముగిసిన భైంసా సమావేశం

భైంసారూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఎంపీపీ కల్పన అన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన భైంసా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏడుగురు ఎంపీటీసీలు, ఎనిమిది మంది సర్పంచ్‌లు, మత్స్యశాఖ మినహా మిగతా శాఖల వారంతా హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి విన్పించారు. సభ్యులెవరూ సమస్యలు లేవనెత్తకపోవడంతో చర్చ జరగలేదు. సమావేశం ప్రారంభమైన గంటలోపే ముగించేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు గంగాధర్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కల్పన

కోరం లేక సారంగపూర్ సమావేశం వాయిదా

సారంగపూర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సారంగపూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ మహిపాల్‌రెడ్డి తెలిపారు. అధికారులు హాజరైనా.. కోరం(సమావేశం నిర్వహణకు కనీస సభ్యులు లేకపోవడం) లేక సమావేశాన్ని వాయిదా వేశామని.. మళ్లీ సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని ఎంపీపీ పేర్కొన్నారు.

పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవం

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగు వర్ణమాల, పదాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న, ఉపాధ్యాయులు ఉమారాణి, మానస, పల్లవి, అఖిల, రాధిక ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు సారథిరాజు, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.



కుంటాల: పెంచికల్‌పాడ్ పాఠశాలలో..

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు తెలుగు అక్షరాలతో ప్రదర్శన చేశారు. ఉపాధ్యాయులు మాతృభాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

దస్తురాబాద్: మండలంలోని గొడిసీర్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం విద్యార్థులకు మాతృభాషపై వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, శ్రీదేవి, రాధిక, వెంకట్రాజం, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీతోనే అన్నివర్గాలకు న్యాయం'

ఖానాపూర్: తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీనగర్‌లో శక్తికేంద్రం ఇన్‌చార్జి దాసరి శ్రీనివాస్, బీజేపీ పట్టణాధ్యక్షుడు నాయిని సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాలను కాలనీవాసులకు వివరించారు. రాము, మల్లయ్య, బుచ్చన్న, ఆనంద్, నర్సయ్య, శ్రీనివాస్, రాజేశ్వర్, అనిల్‌రావు, కిషన్, నయీం పాల్గొన్నారు.

గోసంపల్లెలో..

గ్రామీణస్థాయిలో బీజేపీని బలోపేతం చేయడమే మనందరి లక్ష్యమని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, పార్టీ నియోజకవర్గ నాయకులు హరినాయక్, జానుబాయి అన్నారు. ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె గ్రామంలో బూత్ అధ్యక్షుడు అమంద రాజ్‌కుమార్ నివాసంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం మండలంలోని బీర్నందిలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎనగందుల రవి అధ్యక్షతన జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. రాజశేఖర్, ప్రకాష్, స్వామి, లక్ష్మినారాయణ, నరేశ్, రాకేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



తాండ్ర(జి)లో మాట్లాడుతున్న రావుల రాంనాథ్

తాండ్ర(జి)లో ప్రజాగోస–బీజేపీ భరోసా

సారంగపూర్: మండలంలోని తాండ్ర(జి) గ్రామంలో మంగళవారం పార్టీ శక్తి కేంద్ర ఇంఛార్జీ జంగిలి రవి అధ్యక్షతన ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ, అర్హులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు వంటి అనేక వాగ్దానాలను తుంగలో తొక్కాడని విమర్శించారు. ఇటీవల మరణించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్‌చార్జి సాగర్, మండలాధ్యక్షుడు విలాస్, నాయకులు భూపతిరెడ్డి, శంకర్, గంగాధర్, వినోద్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని టెంబుర్ని గ్రామంలో నిర్వహించిన శక్తి కేంద్రం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో మాజీ కౌన్సిలర్ నూతుల భూపతి రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అర్జున్‌సింగ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి నరేశ్ గౌడ్, భూమేశ్, ప్రదీప్ పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలి

పెంబి: జీవో నం60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మందపల్లి పంచాయతీ నుంచి పెంబి మండల కేంద్రం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, మండలాధ్యక్షుడు మల్లేశ్, మండల కార్యదర్శి లింగన్న, సిబ్బంది అనిల్, ఆశన్న, గంగామణి, నర్సవ్వ, రాజవ్వ, పెద్దులు, గంగాధర్, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్ననాయకులు

అపరిచితులకు ఓటీపీ, పిన్‌నంబర్ చెప్పొద్దు

ఖానాపూర్: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. అపరిచితులు ఫోన్ చేసి ఓటీపీ, పిన్‌నంబర్ వంటి వివరాలు అడిగితే చెప్పవద్దని ఖానాపూర్ ఎస్సై ఆర్. శంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌లకు రిప్లై ఇవ్వవద్దన్నారు. ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంపవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హమీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోశ్‌రెడ్డి, ఏఎస్సై రాంచందర్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

- డీఆర్డీవో విజయలక్ష్మి

లక్ష్మణచాంద: పనులకు వచ్చే ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో విజయలక్ష్మి.. సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని పీచర గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన రోడ్డు పనులను డీఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేసి రోజుకు రూ.257 పొందేలా చూసుకోవాలని కూలీలకు సూచించారు. ఇందులో ఏపీడీ ప్రసాద్, ఏపీవో ప్రమీల, టీఏ దినేశ్, నారాయణ, పంచాయతీ కార్యదర్శి సాయిప్రసాద్ పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న విజయలక్ష్మి

బాబాను దర్శించుకున్న ఐడీసీ చైర్మన్

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని గండి రామన్నక్షేత్రంలోని సాయిబాబా ఆలయంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) చైర్మన్ ఎస్.వేణుగోపాలచారి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సింగిల్‌ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా వేణుగోపాలచారి మాట్లాడుతూ గండి రామన్న ఆలయంతో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉందన్నారు. సాయిదీక్షా సేవా సమితి సభ్యులు దేవేందర్‌రెడ్డి, నరాల రేణుకదాస్, శ్రీధర్, నందు, సోమేశ్వర్, భూషణ్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న వేణుగోపాలచారి

నిధులు మంజూరు చేయాలి

కుంటాల: నర్సాపూర్(జి) మండలం అర్లి(కే) ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక నేతలు ఐడీసీ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారిని భైంసాలో కలిసి విన్నవించారు. కార్యక్రమంలో డీసీజీబీ డైరెక్టర్ తుర్పాటి వెంకటేష్, హన్మాండ్లు, నర్సరెడ్డి, దిగంబర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దు

మామడ: విద్యార్థులు భయం విడిచిపెట్టి ధైర్యంగా పరీక్షలు రాయాలని సైకాలజిస్టు డా.అల్లాడి సురేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొరిటికల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రణాళికతో ముందుకు సాగితేనే విజయం సాధిస్తామన్నారు. పోషకాహారం తీసుకుంటే మానసికంగా, శారీరకంగా బలంగా మారుతామన్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

'సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి'

నిర్మల్‌చైన్‌గేట్: మెదక్‌లో లాకప్‌లో చనిపోయిన ఖదీర్‌ఖాన్ మృతి ఘటనపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఇందులో డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు నాందేడపు చిన్ను, సత్యం చంద్రకాంత్, ఇమ్రానుల్లా, సంతోష్, సాయికృష్ణ, జమాల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వడం లేదని ఫిర్యాదు

నిర్మల్‌చైన్‌గేట్: అధికారిక కార్యక్రమాలకు తమకు సమాచారం ఇవ్వడం లేదని సోన్ ఎంపీపీ మానస ఆరోపించారు. ఈ మేరకు అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ కలెక్టరేట్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల సోన్ మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో తన పేరు శిలాఫలకంపై ఉంచినా సమాచారం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హరీష్, సత్యం చంద్రకాంత్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత

నిర్మల్‌రూరల్: తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తోందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ మండలం కొట్ల(కె) గ్రామానికి చెందిన యు.హరీశ్‌కుమార్ అనే రైతు ఇటీవల మృతి చెందగా ఆయన పేరిట రూ.ఐదు లక్షల రైతు బీమా చెక్కు మంజూరైంది. మంగళవారం సోన్ మండలం సిద్దలకుంటలో జరిగిన కార్యక్రమంలో బాధిత రైతు కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, ఏవో వసంతకుమార్, ఏఈఓ హర్షిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

భైంసాటౌన్: కేబుల్ టీవీ వినియోగదారులకు భారంగా మారే ట్రాయ్ కొత్త టారిఫ్ ఆర్డర్ ఎన్టీఓ 3ను వెంటనే రద్దు చేయాలని కేబుల్ ఆపరేటర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారిని భైంసాలో కలిసి విన్నవించారు. 2023 మార్చి నుంచి అమలులోకి రానున్న ఎన్టీఓ 3ను వెంటనే నిలిపివేసేలా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. వినోదాన్ని నిత్యావసరంగా గుర్తించి జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించాలన్నారు. శ్రీమేధా కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు నాంపల్లి రత్నం, పోతాజీ, లక్ష్మణ్, పురుషోత్తం ఉన్నారు.

ఎల్లమ్మ బోనాలు

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట గ్రా మంలో మంగళవారం ఎల్లమ్మ తల్లికి బో నా లను సమర్పించారు. ప్రతి ఇంటి నుంచి బోనం ఎ త్తుకొని ఒగ్గు కళాకారులతో కలిసి నైవేద్యం సమర్పించారు.

పోస్టర్ ఆవిష్కరణ

దస్తురాబాద్: జిల్లా కేంద్రంలో ఈనెల 24న నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు బంజారాలు తరలి రావాలని సేవాలాల్ ఉత్సవ సమితి నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సేవాలాల్ జయంతికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. బంజారా ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రావ్, మున్యాలతండా, ఎర్రగుంట గ్రామాల సర్పంచ్‌లు సురేశ్‌నాయక్, బిల్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి

తానూరు: మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ఆ సంఘం తాలుక అధ్యక్షుడు రోళ్ల రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని హంగిర్గా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో కొనుగోలు స్థలంలో సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షుడు పోశెట్టి, సర్పంచ్ బాలాజీ, మండలాధ్యక్షుడు పోశెట్టి, సహాయ కార్యదర్శి రాజు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం

ఖానాపూర్: బదిలీపై వెళ్తున్న ఖానాపూర్ సీఐ అజయ్‌బాబును మంగళవారం పలువురు సన్మానించారు. స్థానిక నాయకులతో పాటు జర్నలిస్టులు వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు. ఏఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర్‌నాయక్, స్టీఫెన్, నరేశ్ తదితరులు ఉన్నారు.